క్లుప్తంగా

గృహిణి అదృశ్యం


కృష్ణవేణి(ఫైల్)

పహాడీషరీఫ్: గృహిణి అదృశ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం..తుక్కుగూడలోని హర్షగూడకు చెందిన కృష్ణవేణి (35)కు మతిస్థిమితం సరిగ్గా లేక అమ్మగారింటి వద్దే ఉంటుంది. అక్టోబర్ 30 సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిన కృష్ణవేణి తిరిగి రాలేదు. దీంతో ఆమె సోదరుడు నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 87126 62367 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

ఘనంగా కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ దినోత్సవం


ప్రదర్శనను తిలకిస్తున్న ప్రొఫెసర్లు ముత్యం రెడ్డి, సత్యనారాయణ తదితరులు

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబీసెంట్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో మంగళవారం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ దినోత్సవాన్ని ఘనం నిర్వహించారు. ప్రొఫెసర్లు ముత్యంరెడ్డి, సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కాలేజీ సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. ప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ సురేఖరెడ్డి, సుమతి, అధ్యాపకులు దేవకి, లావణ్య, భాస్కరలక్ష్మి, అసీఫా పాల్గొన్నారు.

అభివృద్ధిని గెలిపించండి

చైతన్యపురి: ఎల్‌బీనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా చైతన్యపురిలో ఆ పార్టీ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళా నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, పార్టీ సంక్షేమ పథకాలపై కరపత్రాలను పంచిపెట్టారు. తిరిగి సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు కృష్ణ, తులసి కృష్ణ, జలందర్, శ్రీనివాస్, కిరణ్, సంగీత, పావని, అనిత, సరిత, అర్చన, కవిత, అనూరాధ, జ్యోతి, తస్లీమా, మంగీ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా షేక్ మహమూద్


షేక్ మహమూద్

సైదాబాద్: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఐఎస్‌సదన్ డివిజన్ సింగరేణి కాలనీకి చెందిన షేక్ మహమూద్ ఎన్నికయ్యారు. ఈనెల 29, 30న రెండు రోజుల పాటు హిమాయత్‌నగర్‌లో నిర్వహించిన 2వ తెలంగాణ రాష్ట్ర ఏఐవైఎఫ్ మహాసభల్లో హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్న ఆయనను రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకుంది. మంగళవారం ఆయన సింగరేణి కాలనీలో మాట్లాడుతూ, విద్య ఉపాధి ఉద్యోగాల అవకాశాల కోసం యువత ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. యువత ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాడతామని ఆయన అన్నారు.

కార్మికులకు అండగా ఏఐటీయూసీ

జిల్లా అధ్యక్షుడు హరిసింగ్ నాయక్


ఐక్యత చాటుతున్న ఏఐటీయూసీ నేతలు

హయత్‌నగర్: కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా హరిసింగ్‌నాయక్ అన్నా రు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీలో ఆయన ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్, జిల్లా ప్రజానాట్యమండలి ప్రధాన కా ర్యదర్శి వేణుగోపాలాచారి, గణేష్ నాయక్, నారాయణ, ఖాసీం, బాలస్వామి, మల్లన్న, నిరంజన్, దేవమ్మ పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

తలకొండపల్లి: మండల పరిధిలోని తుమ్మలకుంట తండాలోని హరిసింగ్ ఇంట్లో మద్యం నిల్వలున్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో ఎక్సైజ్ సీఐ బద్యానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం దాడులు నిర్వహించి 3.6 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం హరిసింగ్‌ను అరెస్టు చేసి చేసినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు స్వప్న, యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలుగా చెరువులు

- మార్నింగ్ వాక్‌లో మంత్రి సబితారెడ్డి


వాకర్స్‌తో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

మీర్‌పేట: కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాలన్న ఉద్దేశంతో శివారు ప్రాంతాల్లోని చెరువులను సుందరీకరణ చేశామని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితారెడ్డి తెలిపారు. ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం మీర్‌పేట చందన చెరువు వద్ద మార్నింగ్ వాక్‌లో ఆమె పాల్గొని సీనియర్ సిటిజన్లు, యువత, మహిళలతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ విజన్‌తో జంట కార్పొరేషన్లలోని 11 గొలుసు కట్టు చెరువుల్లో రూ.40 కోట్లతో ఆధునీకరించి పర్యాటక ప్రాంతాలకు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. దీంతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ముంపు సమస్య పరిష్కారానికి రూ.110 కోట్లతో నాలాల అభివృద్ధి చేపట్టామని, దీంతో కాలనీల్లో దోమలు, దుర్వాసన లేకుండా చేస్తామని వివరించారు. మరోసారి ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మంత్రి వెంట స్థానిక కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

ఓటు వేయించే బాధ్యత కార్యకర్తలదే

పహాడీషరీఫ్: ప్రతి ఓటర్‌ను పోలింగ్ బూత్‌కు తీసుకెళ్లి ఓటు వేయించాల్సిన బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని మంత్రి సబితారెడ్డి సూచించారు. షాహిన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జల్‌పల్లి మున్సిపాలిటీ పార్టీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ జల్‌పల్లికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అలాగే, నియోజకవర్గంలో జల్‌పల్లి మున్సిపాలిటీకే 4 వేల షాదీముబారక్ చెక్కులు ఇచ్చామన్నారు. పహాడీషరీఫ్‌లో 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి మంజూరయ్యిందని.. ఇప్పటికే నాలుగు బస్తీ దవాఖానాలు కూడా ప్రారంభించామన్నారు. రూ.14 కోట్ల వ్యయంతో పహాడీషరీఫ్ దర్గా ర్యాంప్ పనులు కూడా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యకర్తలు జరిగిన అభివృద్ధిని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయాలన్నారు. మరింత అభివృద్ధి కోసం తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సబితారెడ్డి తనయులు కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, పార్టీ నాయకులు సయ్యద్ యూసుఫ్ పటేల్, ఎక్బా ల్ బిన్ ఖలీఫా, సూరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, షేక్ అఫ్జల్, శంషుద్దీన్, అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నారు.


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

సబితారెడ్డిపై భారీ మెజార్టీతో గెలుస్తా


మహేశ్వరం: సభలో మాట్లాడుతున్న అభ్యర్థి లక్ష్మారెడ్డి తదితరులు



తుక్కుగూడ: నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి
- బీఆర్‌ఎస్ ప్రజావ్యతిరేక విధానాలే కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ
- రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ హవా

మహేశ్వరం: మంత్రి సబితారెడ్డిపై భారీ మెజార్టీతో గెలుస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కాంగ్రెస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అమలు కానీ హామీలు ఇచ్చి మోసపూరితంగా గెలుపొందారన్నారు. దళితబంధు అర్హులకు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ కార్యకర్తలే ఇచ్చారని ఆరోపించారు. మన్సాన్‌పల్లి, మంఖాల్, సర్ధార్‌నగర్‌లలో నిర్మాణం చేసిన డబుల్ బెడ్రూం ఇళ్లను స్థానికులకు ఇవ్వకుండా స్థానికేతరులకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, వచ్చిన తెలంగాణలో యువత, రైతులు ప్రతి ఒక్కరిని సీఎం కేసీఆర్ మోసం చేశారని ఆయన మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం అందజేత,రూ.500లకే వంట గ్యాస్ అందిస్తామన్నారు. రైతు భరోసా కింద ఏటా రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15000, వ్యవసాయ కూలీలకు రూ.12000 అందజేస్తామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేస్తామన్నారు. చేయూత కింద వృద్ధులకు రూ. 4 వేల పింఛన్లు ఇస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని బీఆర్‌ఎస్ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, ఎనుగు జంగారెడ్డి, అమరేందర్‌రెడ్డి, జానకిరామ్, మండల పార్టీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు కావలి దశరథ,నందిగామ నర్సింహ, ప్రవీణ్, నారాయణ, అంజయ్య, హరినాథ్‌గౌడ్, రాజునాయక్, చంద్రమోహన్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

మోసగాళ్లను ఓడిద్దాం

కందుకూరు: ప్రజలను మోసం చేసే వారిని ఓడించాలని మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, యువతకు ఉద్యోగాలు, ఉద్యోగ భృతి, దళితులకు మూడు ఎకరాలు, దళిత సీఎం వంటి కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని ప్రశ్నించారు. కేసీఆర్ మయమాటలు నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను గురించి సవివరంగా తెలియజేశారు. కాంగ్రెస్ పాలనలో మహిళలదే రాజ్యమన్నారు. అందరూ చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సర్పంచ్ శ్రావణి, యూత్ అధ్యక్షుడు నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

తుక్కుగూడ: మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఎల్‌ఆర్ గో బ్యాక్ అంటూ ఆ పార్టీ నాయకులు మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీశైలం జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్థానికేతరులకు కాకుండా, స్థానికులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం పని కష్టపడి పని చేసిన వారికి కాకుండా ఇతర నాయకులకు టిక్కెట్ కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు జంపన్న యాదవ్, రంజిత్, పవన్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.


శారదానగర్‌లో చర్చా గోష్టిలో పాల్గొన్న సీనియర్ సిటిజన్స్

ప్రజా సేవకులకే ప్రాధాన్యం

- ప్రలోభాలకు గురికావొద్దు
- మేధావుల మౌనం దేశానికి మంచి కాదు
- సరైన అభ్యర్థులనే ఎన్నుకోవాలి
- 'సాక్షి' 'ప్రజా ఎజెండా' లో సీనియర్ సిటిజెన్స్

వనస్థలిపురం: ఒకప్పటి రాజకీయాలు వేరు... ఇప్పటి రాజకీయాలు వేరు. నేడు డబ్బులతో ఓట్లు కొని పదవులు పొందుతున్నారు. అభ్యర్థులు ఎలక్షన్లకు ముందు ఒకలా.. ఆ తర్వాత మరోలా ఉంటున్నారు. గెలిచిన తర్వాత సేవను మరచి తమ స్వలాభం చూసుకుంటున్నారు. ఒక పార్టీ నుంచి గెలిచిన వ్యక్తి అదే పార్టీలో ఉంటాడన్న నమ్మకం లేదు. రాజకీయ పార్టీలు ఎన్ని వచ్చినా సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకుల్లో వృద్ధి లేదు, అదానీలు, అంబానీలే అభివృద్ధి చెందుతున్నారు. సేవాగుణం ఉన్నా డబ్బులు లేని వ్యక్తి పోటీచేసే పరిస్థితులు లేవు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా, నిత్యం ప్రజల్లో ఉంటూ నిస్వార్థంగా సేవ చేసే వ్యక్తులనే చట్టసభలకు ఎన్నుకోవాలని పలువురు సీనియర్ సిటిజెన్స్ పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్నంత ఓటింగ్ శాతం సిటీలలో ఉండటం లేదని, మేధావులు, చదువుకున్న వారి మౌనం దేశానికి మంచిది కాదని, సరైన అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అన్నారు.

◆ వనస్థలిపురం శారదానగర్‌లో జీహెచ్‌ఎంసీ ఆసరా డే కేర్ సెంటర్‌లో 'సాక్షి' ఆధ్వర్యంలో 'ప్రజా ఎజెండా' పేరుతో సీనియర్ సిటిజెన్స్‌తో ఏర్పాటు చేసిన చర్చా గోష్టి అర్థవంతంగా జరిగింది. సీనియర్ సిటిజన్స్ అభిప్రాయాలు ఇవీ...

సరైన అభ్యర్థులను చట్టసభలకు పంపిద్దాం...



ప్రజాస్వామ్య దేశంలో ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో సరైన, మేధాసంపత్తి గల వారిని చట్టసభలకు ఎన్నుకోవాలి. అదే మన దేశ ప్రగతికి పునాది. ప్రతి పౌరుడు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి వ్యక్తులను గెలిపించుకోవాలి. సమాజంలో సీనియర్ సిటిజెన్స్‌పై చిన్నచూపు ఉంది. వారి అనుభవాలు,సేవలు సమాజానికి అవసరం.

(కొప్పోలు జగన్నాథరావు, రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్)

సేవ చేసే వారినే గెలిపిద్దాం...



రాజకీయాలు రోజు రోజుకు దిగజారి పోతున్నాయి. రాజకీయ నాయకులు గెలవక ముందు ఒకలా, గెలిచిన తర్వాత మరోకలా ఉంటున్నారు. నోట్లకు ఓట్లు అమ్ముకోకుండా, ప్రజలకు సేవ చేసే వారిని మాత్రమఎన్నుకోవాలి. శారదానగర్ డే కేర్ సెంటర్‌లో మెయింటెనెన్స్ కోసం నెల నెలా ఇచ్చే రూ. 6 వేలు గత కొన్ని నెలలుగా రావడం లేదు.

(ఎస్. జ్ఞానేశ్వర్, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగి)

ఇందిరాగాంధీ జీవితం స్ఫూర్తిదాయకం


ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మధుయాష్కీగౌడ్, ప్రకాష్‌గౌడ్ తదితరులు

నాగోలు: దేశ మాజీ ప్రధాని, భారత రత్న ఇందిరా గాంధీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతిని మంగళవారం కొత్తపేటలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు లింగాల కిషోర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మధుయాష్కీ.. ఇందిరా గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వజీర్ ప్రకాష్‌గౌడ్, బద్దుల వెంకటేష్‌యాదవ్, వేణుయాదవ్, శశిధర్‌రెడ్డి, కవిత, భాను, రాణి, స్వప్న, భాగ్య, సామలేటి సాయిరాం, షేక్‌అబ్దుల్ కరీం, లింగాల బాషాగౌడ్, వహీద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

దిల్‌సుఖ్‌నగర్: బీఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. మంగళవారం ఆర్‌కేపురం డివిజన్ అల్కాపురి, ఆర్‌కేపురం కాలనీలో బీఆర్‌ఎస్ మహేశ్వరం అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి సబితారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సాజిద్, దుబ్బాక శేఖర్, సునీతారెడ్డి, కొండ్ర శ్రీనివాస్, యాదవరెడ్డి, రామచారి, ఊర్మిలారెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని నిరసన


ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

హస్తినాపురం: ఇంద్రప్రస్థ కాలనీ రోడ్డు నంబర్ 6లో 46 గజాల పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేసినా ఎల్‌బీనగర్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు వాపోయారు. అధికారులు నిర్మాణదారుల నుంచి ముడుపులు తీసుకుని వారికే సహకరిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం వారు ఆ నిర్మాణం ముందు నిరసన వ్యక్తం చేశారు. పార్కు స్థలాన్ని కబ్జాచేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడంలేదన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని, లేకపోతే జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మోహన్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నాగార్జున, అంజన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కాయితి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్‌లో బీజేపీ జెండా ఎగరవేయాలి


సమావేశంలో పాల్గొన్న మునిరత్నం నాయుడు, సామ రంగారెడ్డి తదితరులు

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని కర్ణాటక మాజీ మంత్రి, బెంగళూరు సిటీ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు అన్నారు. చైతన్యపురి డివిజన్ బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్‌బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

- ఆ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

నాగోలు: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ అన్నారు. మంగళవారం కొత్తపేట డివిజన్ స్నేహపురి కాలనీ అధ్యక్షుడు అనంతుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో గెలిపించి సోనియాగాంధీ బహుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ జెడ్పీ చైర్మన్ శరత్‌రెడ్డి, కొత్తపేట మాజీ కార్పొరేటర్ ప్రకాష్, కిషోర్‌గౌడ్, సుబ్రహ్మణ్యం, వెంకట్‌రెడ్డి, రాములుగౌడ్ పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో మభ్యపెట్టను ...

మన్సూరాబాద్: కాలనీవాసులు ఏమీ అవసరమో చెప్పండి..అవే మేనిఫెస్టోలో పెడతా... మోసపూరిత హామీలతో మభ్యపెట్టనని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. నాగోలు డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీలో ఆయన మార్నింగ్ వాక్ చేపట్టి ప్రజలను కలుసుకున్నారు. ''మీ కుటుంబ సభ్యుడిగా వస్తున్నా..అవకాశం ఇవ్వండి.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటా'' అని భావోద్వేగంతో తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు జయప్రకాష్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల ఇంటింటి ప్రచారం


రాఘవేంద్ర కాలనీలో ప్రచారంలో చేస్తున్న నేతలు


15వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మేయర్

బడంగ్‌పేట్: మంత్రి సబితారెడ్డి గెలుపుకోసం బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడంగ్‌పేటలోని రాఘవేంద్ర కాలనీలో ఇంటింటికి తిరిగి సబితారెడ్డి చేసిన అభివృద్ధిని, చేయబోతున్న అభివృద్ధి పనులను ప్రజలకు కరపత్రాల ద్వారా వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించిన ఘనత సబితారెడ్డికే దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో సబితను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్జున్, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఆనంద్‌రెడ్డి, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజు, నరేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బల్వంత్, మూర్తి, డానియల్, నరహరిగౌడ్ పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో..

మీర్‌పేట: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహాన్ మంగళవారం 15వ డివిజన్‌లోని కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో హారతి వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, రవీందర్‌గౌడ్, శివానిరెడ్డి, రామకృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

సరూర్‌నగర్‌లో

హుడాకాంప్లెక్స్: జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం సరూర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అనిత పాదయాత్ర చేశారు. హుడాకాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో పర్యటించి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో యువనేత కళ్యాణ్‌రెడ్డి, మహేందర్‌యాదవ్, బేర బాలకిషన్, రాఘవేంద్ర గుప్తా, రుషిగుప్తా పాల్గొన్నారు.

సబితారెడ్డి విజయం తథ్యం

కందుకూరు: మహేశ్వరంలో సబితారెడ్డి విజయం తథ్యమని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజేందర్‌రెడ్డి, సర్పంచ్ రాము, పార్టీ గ్రామ ఇన్‌చార్జి ఢిల్లీ శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని సరస్వతిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. అలాగే, గూడూరులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ, మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గూడూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు దీక్షిత్‌రెడ్డి, రైతు బంధు గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి,గణేష్ పాల్గొన్నారు.


సరూర్‌నగర్‌లో..


సరస్వతిగూడలో..


గూడూరులో..